ఆటోడ్రైవర్లకు కార్మిక బీమా



నెక్కొండ : ర్యాలీని ప్రారంభిస్తున్న రాజ్‌కుమార్



నర్సంపేట : ఆటో కార్మికుడికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



చెన్నారావుపేట : కేక్ కట్ చేస్తున్న కృష్ణారెడ్డి



దుగ్గొండి : జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై పరమేష్

నర్సంపేట : ఆటోడ్రైవర్లకు కార్మిక బీమా వర్తింపజేసే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో బీఆర్టీయూ అనుబంధ నవతెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సెంటర్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కేక్ కట్ చేసి మాట్లాడారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నవతెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, హమాలీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీ నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో..

తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ (టీఏడీయూ) డివిజన్ అధ్యక్షుడు కల్లెపల్లి సురేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో యూనియన్ రాష్ట్ర గౌరవ సలహాదారు శానబోయిన రాజ్‌కుమార్ హాజరై కేక్ కట్ చేసి ఆటోడ్రైవర్లను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్రం కుమార్, ఉపాధ్యక్షుడు మద్దెల రాంబాబు, పట్టణ ఇన్‌చార్జి కొమ్ము వినయ్‌కుమార్, ఉపేందర్, సూరి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, బండారి సత్యం, అధ్యక్షుడు గుర్రం భిక్షపతి, నాయకులు వైనాల రాజేష్, జంగిలి సది, ననుమాస రాములు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని నాయబ్ తహసీల్దార్ రాజ్‌కుమార్, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాము ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ యమునరెడ్డి, నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

దుగ్గొండి : టీఏడీయూ జెండాను ఎన్నారై శానబోయిన రాజ్‌కుమార్‌తో కలిసి ఎస్సై పరమేష్ ఆవిష్కరించారు. గిర్నిబావిలోని వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై ఆటో ర్యాలీని ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మోడెం విద్యాసాగర్, గుడిపెల్లి శ్రీనివాసరెడ్డి, సింగతి కార్తీక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం అభినందనీయం

- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పర్వతగిరి : చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు

నర్సంపేట : ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడం అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ కిషన్ తెలిపారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు, కార్మికులతో కలిసి బీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ, రజని మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల 43 వేల మందికిపైగా ఆర్టీసీ ఉద్యోగుల జీవితాలకు భరోసా లభించిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కౌన్సిలర్లు శీలం రాంబాబు, పాషా, బోడ గోలియానాయక్, రజిత చంద్రమౌళి, దేవోజు తిరుమల సదానందం, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు రావుల సతీష్, చుక్క అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఇస్లావత్ దేవీలాల్, కార్యదర్శి సముద్రాల శ్రీనివాస్, అడ్వైజర్ రంగు వెంకటేశ్వర్లు, చీఫ్ అడ్వైజర్ అశోక్, కోశాధికారి ఆర్షం యుగేందర్, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ జెడ్పీటీసీ లూనావత్ పంతులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం కేసీఆర్ ఉద్యోగ, కార్మిక పక్షపాతి



నర్సంపేట : సీఎం కేసీఆర్‌ను ఉద్యోగ, కార్మిక పక్షపాతిగా స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివర్ణించారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ఉద్యోగులు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం నిర్ణయం 43 వేల మంది ఆర్టీసీ ఉద్యోగుల శ్రమకు దక్కిన గౌరవమని తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేటు బస్సుల అసోసియేషన్ అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్, ఆర్టీసీ కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని జెడ్పీ స్కూల్‌లో చోటు చేసుకుంటున్న అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాటోతు యాకుబ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడారు. పాఠశాలలో ఆవరణలో మద్యం తాగి సీసాలను వదిలి వెళ్తున్నారని, తలుపులు పగలగొట్టారని, బోర్ మోటారును దొంగిలించారని తెలిపారు. పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా వారికి జగన్‌మోహన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటప్రసాద్‌రావు, శ్రీనివాస్, ముస్తాఫా, రత్నాకర్‌రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గణేష్



నర్సంపేట : తెలంగాణ మాల మహానాడు అనుబంధ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధార గణేష్ నియమించారు. ఈ మేరకు గణేష్‌కు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండెల యాదలక్ష్మీ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గునిగంటి ఈశ్వర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో రామ్మూర్తి, యాదలక్ష్మీ మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు ములుగు, ఏటూరునాగారం అటవీ ప్రాంతాల్లో నష్టపోయిన దళితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం అధ్యక్షుడు గణేష్ మాట్లాడారు. దళితుల అభివృద్ధికి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి, గుంటి వీర ప్రకాశ్, రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే రామ్మోహన్, మండల అధ్యక్షుడు గద్ద ఎల్లయ్య, నర్సంపేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు నూనె స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడిగా..



సంగెం : గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కత్తి రమేష్‌గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రమేష్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గౌడ కులస్తుల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

పరామర్శ



సంగెం : మండలంలోని గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిపాటి వెంకటేశ్వర్‌రావును అతడి తల్లి నాగేంద్రమ్మ ఇటీవల మృతి చెందిన సందర్భంగా మహబుబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మంగళవారం పరామర్శించారు. తొలుత నాగేంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, నాయకులు బత్తిని అనిల్ గౌడ్, మాజీ ఎంపీపీ పర్వతనేని జయరావు పాల్గొన్నారు.

రేవూరిపై కాంగ్రెస్ విమర్శలు సిగ్గుచేటు



సమావేశంలో మాట్లాడుతున్న రేసు శ్రీనివాస్

నర్సంపేట : మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ నర్సింహరాములు, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్ అన్నారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేపట్టిన ధర్నాలో అధికార పార్టీపై విమర్శలు చేయకుండా మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డిని విమర్శించినట్లు కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలు అర్థరహితమని చెప్పారు. నియోజకవర్గంలో ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో ప్రజలే ఆలోచించాలని ప్రకాష్‌రెడ్డి కోరగా ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు వక్రీకరించారని తెలిపారు. రైల్వే కాంట్రాక్టు పనుల కోసమే రేవూరి ప్రకాష్‌రెడ్డి బీజేపీలో చేరారని వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డిపై చేసిన విమర్శలను ఛాలెంజ్‌ని స్వీకరించాలని, లేదంటే బహిరంగ క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. సమావేశంలో దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాశ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు



చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఏసీడీపీఓ విద్య మాట్లాడారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో పాపయ్యపేట సర్పంచ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, కవిత, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

‘కోనారెడ్డి చెరువు’పై విచారణ చేయాలి



చెరువును పరిశీలిస్తున్న నాయకులు

వర్ధన్నపేట : వర్ధన్నపేట మండలంలోని కోనారెడ్డి చెరువు పనుల్లో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ చేయాలని ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దొనికెల మధుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు, డాక్టర్ సంకినేని వెంకట్ డిమాండ్ చేశారు. ఆ చెరువును వారు మంగళవారం పరిశీలించి మాట్లాడారు. 2020లో భారీ వరదలకు కోనారెడ్డి చెరువు కట్ట తెగిపోగా మరమ్మతులకు ప్రభుత్వం రూ.13.64 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాగా అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై కాంట్రాక్టర్‌తో నాసిరకంగా పనులు చేయించారని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల కురిసిన వర్షాలకు కోనారెడ్డి చెరువుకు గతంలో తెగిన చోటే మళ్లీ తెగే ప్రమాదం ఏర్పడిందని, అధికారులు అక్రమాలు బయటపడకుండా సుమారు 100 ఏళ్ల క్రితం నిర్మించిన అలుగు మత్తడిని ధ్వంసం చేసి గండిపెట్టారని తెలిపారు. చెరువు నీటిని రైతులకు ఉపయోగపడకుండా బయటకు పంపినట్టు చెప్పారు. నీటిని పంపడం వల్ల సుమారు 200 ఎకరాల పొలాలు కొట్టుకపోయి ఇసుక మేటలు వేశాయని వివరించారు. బాధిత రైతులకు పరిహారం చెల్లించాలని, అక్రమాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆకేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం తెగిపోవడంలోనే నాసిరకం పనులు, అవినీతే కారణమని భావిస్తున్నట్లు తెలిపారు.

‘గాలికుంటు’ నివారణ టీకా వేయించాలి

చెన్నారావుపేట : రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకా వేయించాలని డాక్టర్ మంజీలాల్ కోరారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పలు పశువులకు మంగళవారం గాలికుంటు నివారణ టీకా వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజీలాల్ మాట్లాడారు. ఈనెల 28 వరకు ఆవులు, గేదెలకు గాలికుంటు నివారణ టీకా వేస్తామని, నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నల్లబెల్లి : మండలంలోని మూడుచెక్కలపల్లి బర్లగడ్డ నుంచి కొండాపూర్ వరకు రూ.25 లక్షల వ్యయంతో చేపట్టిన మట్టి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఆంగోత్ పూల్ సింగ్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించారంటూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హచ్చు, నెహ్రు, దారవత్ బోజ్యా, నమేష్, అగ్ని, ప్రేమ్ కుమార్, వెంకన్న, సుమన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రావు



సభ్యత్వం ఇస్తున్న అశోక్‌రావు, తదితరులు

పర్వతగిరి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పీఆర్టీయూ పని చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు పానుగోటి అశోక్‌రావు తెలిపారు. ఆ యూనియన్ మండల శాఖ అధ్యక్షుడు భూక్య రాములు, ప్రధాన కార్యదర్శి ఉగ్గె రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని గుంటూరుపల్లి, చౌటపల్లి, కొంకపాక గ్రామాల్లోని ప్రభుత్వ హైస్కూళ్లలో మంగళవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అశోక్‌రావు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆకాంక్షించారు. తొలుత పలువురు ఉపాధ్యాయులకు యూనియన్ సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గఫార్, దీకొండ నర్సింహారావు, కల్లూరు వెంకటేశ్వర్లు, దుంపేటి విశ్వనాథం, నర్సింహస్వామి, సురేష్, ఖలీల్, జిల్లా బాధ్యులు పాక కుమార్, ఫరీద్, డాక్టర్ కుమారస్వామి, మండల శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కోతుల కుమార్ పాల్గొన్నారు.

నిప్పంటుకుని ఇల్లు దగ్ధం

రాయపర్తి : మండలంలోని బోజ్యానాయక్‌తండాలో భూక్యా దేవా ఇల్లు మంగళవారం నిప్పంటుకుని దగ్ధమైంది. తనే నిప్పంటించినట్టు ఓసారి, నీళ్ల కాగబెడుతుండగా నిప్పంటుకుందని మరోసారి దేవా పొంతన లేకుండా చెప్పాడు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను చల్లార్చారు. ఇల్లు, ఇంట్లోని సామగ్రి దహనమైంది.

చదువుతోనే మెరుగైన జీవితం



విద్యార్థులతో ఏఎస్సై ముసలయ్య, తదితరులు

వర్ధన్నపేట : చదువుకుంటేనే జీవితం మెరుగ్గా ఉంటుందని ఏఎస్సై ముసలయ్య తెలిపారు. పట్టణంలోని పుస్కోస్ పాఠశాలలో విద్యార్థి నాయకుల ప్రమాణీ స్వీకారం కార్యక్రమం మంగళవారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. న్యాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్నికైన విద్యార్థులను అభినందించి బ్యాడ్జీలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం డైసీ, అడ్మినిస్ట్రేటర్ జెన్నీఫర్, సిస్టర్ వలస టీచర్లు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

రాయపర్తి : మండలంలోని సూర్యతండాకు చెందిన బానోతు వేణు, జగన్నాథపల్లికి చెందిన గుగులోతు రవీందర్ బైకులపై తరలిస్తున్న 11 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. తనిఖీల్లో ప్రతిభ చూపిన హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్లు రమేష్‌బాబు, శరత్‌కుమార్, బాబు, అనిల్‌లను అభినందించారు.

ఏసీపీకి బీఆర్ఎస్ నాయకుల అభినందన



ఏసీపీ తిరుమల్‌తో బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట రూరల్ : నర్సంపేట ఏసీపీగా తిరుమల్ ఇటీవల బాధ్యతలు స్వీకరించగా ఆయన్ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం కలిసి అభినందించారు. శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు భూక్య వీరన్న, నాయకులు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి, వల్లాల కర్ణాకర్, చేరాల గోవర్ధన్, దార రాజేందర్, కడారి కుమారస్వామి, శ్రీరాములు కోటేశ్వర్, కందుల రాజిరెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మందు పిచికారీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నర్సంపేట : ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని 12వ వార్డు కౌన్సిలర్ మహబూబ్‌పాషా కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలోని ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది మంగళవారం బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహబూబ్ పాషా మాట్లాడారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యత



దుగ్గొండి : మొక్క నాటుతున్న డీపీఓ కల్పన



చెన్నారావుపేటలో..



నెక్కొండ: గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

దుగ్గొండి : హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటడంతోపాటు సంరక్షించడాన్ని బాధ్యతగా జిల్లా పంచాయతీ అధికారి కల్పన అభివర్ణించారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. భవిష్యత్ తరాల బాగు కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఏపీఓ శ్రీనివాస్, సర్పంచ్ కొండం రమాదేవి, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సునిత, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భారతి మాట్లాడారు. మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు బాటలు వేయొచ్చని చెప్పారు. కాలుష్య నిర్మూలన కోసం మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని గురుకుల బాలికల విద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. నాటిన మొక్కల సంరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి యమునరెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్, ఏపీఓ జాకబ్, ఈఓ సదానందం, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



నెక్కొండ : కబడ్డీ ఆడుతున్న జీపీ కార్మికులు

నర్సంపేట రూరల్/సంగెం/చెన్నారావుపేట/నెక్కొండ : నర్సంపేట, సంగెం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో జీపీ కార్మికుల సమ్మె మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. నర్సంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెను ఉద్దేశించి వరంగల్ జిల్లా జేఏసీ కార్యదర్శి, సహాయ కార్యదర్శి జన్ను శ్రీనివాస్, నల్ల మహేందర్ మాట్లాడారు. సంగెంలో చేపట్టిన సమ్మెలో జేఏసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పోశాల రమేష్, సుమన్ మాట్లాడారు. చెన్నారావుపేటలో చేపట్టిన సమ్మెలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దూడయ్య మాట్లాడారు. నెక్కొండలోని అంబేడ్కర్ సెంటర్‌లో జీపీ కార్మికులు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నరేష్ మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఖండించారు.

డీలర్ల సంఘం మండల కమిటీ ఎన్నిక



శ్రీధర్‌ను సత్కరిస్తున్న మోహన్, తదితరులు

వర్ధన్నపేట : రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల కమిటీని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా చెన్న శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కస్తూరి సదానందం, ముఖ్య సలహాదారుగా సిలివేరు కుమారస్వామి, కోశాధికారిగా గడ్డం జీవరత్నం, ఉపాధ్యక్షులుగా పాము నర్సయ్య, బిర్రు కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా ఎర్ర శ్రవణ్, కార్యవర్గ సభ్యులుగా భూక్యా వర్జన్, తుమ్మల శోభారాణి, కుమారస్వామి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు దామోదర్ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కమిటీ..



కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నర్సంపేట : నర్సంపేట పట్టణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్రారపు పైడయ్య, గౌరవ అధ్యక్షుడిగా దాసరి నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా పాలాయి రవి, మండల శ్రీనివాస్, కార్యదర్శిగా రాయరాకుల సారంగపాణి, ప్రచార కార్యదర్శులుగా ముద్దంగుల రవి, సంపంగి సొలయ్య, కోశాధికారిగా హరిదాస్యం వాసు, ముఖ్య సలహాదారులుగా దామెరశెట్టి ఉత్తరయ్య, ఓర్సు తిరుపతి, కేతిడి వీరారెడ్డి, బైరి తిరుపతిరెడ్డి, శివరాత్రి స్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పైడయ్య మాట్లాడారు. టెండర్లు అయిన తర్వాత ఎవనే కూడా వర్క్‌ను మధ్యలో ఆపకుండా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సంకినేని వెంకటేశ్వర్లు, సంకినేని హనుమంతరావు, మంద ప్రసాద్, అనంతగిరి రవిరాజ్, గాయపు రవి, తదితరులు పాల్గొన్నారు.